17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 25 జనవరి 2024
పేజీలు : 8

# యధేచ్ఛగా షెడ్ల నిర్మాణాలు



-టిఎస్ బీ-పాస్ తుంగలోకి....-చోద్యం చూస్తున్న పంచాయతి అధికారులు

-ఫిర్యాదు చేసిన కనీసం స్పందించరూ, కేవలం నోటీసులతో సరి -కీసర పంచాయతి ఆధాయానికిలల్లో గండి...అంతా స్వంత జేబులోకేనని జోరుగా ప్రచారం

3 లో

# పాలమూరు పార్లమెంట్‌లో పాగా వేద్దాం

- సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచందర్‌రెడ్డి
- వంశీని గెలిపిస్తే పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హెూదా
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- వంశీ మనస్సు గొప్పది ఆదరిస్తే అండగా ఉంటాడు
- మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి





షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జనవరి 24) : పాలమూరు పార్లమెంట్‌లో పాగా వేద్దామని సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కుంట్ల రాంరెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తోపాటు ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, అనిరుధ్‌రెడ్డి, వాకిట శ్రీహరి, మధు సూధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిలతో కలిసి వంశీచందర్‌రెడ్డి సతీ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీచందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటానని, పార్టీకోసం ఎంతటి త్యాగాలకైనా వెనకాడబోనన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో కలిసిపోయే ప్రమాదం ఉందని, కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రజలను చైతన్యం చేసి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..

సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచందర్‌రెడ్డిని గెలిపిస్తే పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకువస్తారన్నారు.

మిగతా 2లో

# అక్రమ వసూళ్ల దందా

6 లో

- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే అడ్డా
- ప్రతి దస్తావేజుకు పక్కాగా వసూలు
- విచ్చలవిడిగా క్రయ విక్రయాల్లో అధికారుల దందా
- రిజిష్ట్రేషన్ కార్యాలయాల్లో ఆగని వసూళ్ళు
- నేరుగా వెళితే కావాలనే కొర్రీలు వేస్తున్న అధికారులు



## రైతులు అధిక లాభాలు పొందే విధంగా

# అధికారులు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి
- జిల్లాలో కూరగాయల సాగుకు కృషి చేయాలి: వైస్ ఛాన్స్‌లర్ నీరజ ప్రభాకర్
- కలెక్టరేట్‌లో మామిడి సాగుపై రైతులకు అవగాహన సదస్సు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి24):ఉద్యాన పంటలు సాగు చేస్తూ రైతులు అధిక లాభాలు పొందే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో

మిగతా 6లో

## ఎం.వి.ఎస్.ఆర్ ఈ సి చైర్మన్‌గా పీ వి ఆర్ కశ్యప్ సెక్రటరీగా డాక్టర్ కేపీ శ్రీనివాసరావు ఎన్నిక



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 24); నాదర్గుల్లోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల ఎం వి ఎస్ ఆర్, మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాల సైదాబాద్ లో యాజమాన్యపు సొసైటీ మాతృశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ బోర్డు కు జరిగిన ఎన్నికల్లో పి వి ఆర్ కశ్యప్ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సెక్రటరీగా గత రెండు సంవత్సరాలుగా చైర్మన్గా పనిచేసిన డాక్టర్ కె.పి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా జూపూడి సుధాకర్ ఉపాధ్యక్షులుగా డాక్టర్ కే సీతారాం బాబు ఎం కృష్ణ కుమార్ సహకారదర్శులు గా ఎం వాసుదేవరావు ఆర్ పార్థ సారధి లు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన చైర్మన్ భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు గారి మనవడు స్వర్గీయ పీవీ రాజేశ్వరరావు కుమారుడు 16 మంది సొసైటీ సభ్యులు కలిసి కార్య నిర్వాహక కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన చైర్మన్ పి వి ఆర్ కశ్యప్ సెక్రటరీ కేపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.... గత 43 సంవత్సరాలుగా సాంకేతిక విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని నూతన కార్యవర్గం కూడా సాంకేతిక విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. తమ కళాశాలలో రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు లలో ఉన్నాయని అదేవిధంగా ఉండేలా నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తూ నైపుణ్య అభివృద్ధికి శిక్షణ ద్వారా ఎక్కువ ప్రాంగణ నియామకాలు జరిగేలా చూస్తామని తెలిపారు. తమ మీద నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సొసైటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా మాతృశ్రీ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు వ్యవహరించారని వారు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని సొసైటీ సభ్యులు జితేంద్ర నాథ్, డాక్టర్ రాధాకృష్ణన్ రావు, పవన్ కుమార్, ఉమాదేవి, వసంత కుమార్, హిరణ్మయి , యం సాగరిక ,కే వెంకటేశ్వర్ గుప్తా, ఎం బీ ఎస్ ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కనకదుర్గ వైస్ ప్రిన్సిపాల్ మూర్తి, టీం ప్లేస్మెంట్ అండ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ ప్రసన్నకుమార్ హెచ్ ఓ డీలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## పాలమూరు పార్లమెంట్‌లో పాగా వేద్దాం

***మొదటిపేజీ తరువాయి...*** వంశీచందర్‌రెడ్డికి నేరుగా జాతీయ స్థాయి నాయకులతో పరిచయాలు ఉన్నాయని, ఆయనను గెలిపించుకుంటే మన ప్రాంతానికి అత్యధికంగా నిధులు వస్తాయన్నారు. గత పాలకులు ఈ ప్రాంత ప్రజలకు ద్రోహం చేశారని, తమ ఆస్తులు కూడబెట్టుకున్నారే తప్పా ప్రజలకు చేసింది శూన్యమన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను గత పదేళ్లుగా వేధింపులకు పాల్పడిన ఎవరినీ వదలనని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. వంశీ గొప్ప మనస్సున్న వాడని, అతన్ని ఆదరించి గెలిపిస్తే అండగా ఉంటాడన్నారు. ఏక్షణంలోనైనా నేరుగా కలుసుకునే వ్యక్తి వంశీచందర్‌రెడ్డి అన్నారు. మన ప్రాంత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఆదరించి గెలిపించాలన్నారు. పాలమూరు పార్లమెంట్ పరిధిలో 7 నియోజకవర్గాలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిచారని, అందరి కృషితో ఈ పర్యాయం కాంగ్రెస్ జెండాను ఎగురవేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు తాండ్ర విశాల, వెంకట్‌రాంరెడ్డి, నందిగామ ఎంపీపీ ప్రియాంక, నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, శివశంకర్‌గౌడ్, బాబర్‌ఖాన్, కొంకళ్ల చెన్నయ్య, రఘు, చెంది తిరుపతిరెడ్డి, రమాదేవి, నాగమణి, అనసూయ, మహముద, తదితరులు పాల్గొన్నారు.

## మీర్ పేట్‌లో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్టు





బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 24); మీర్పేట్ పోలీస్ స్టేషన్ లో దొంగ తనాలకు పాల్ప డుతున్న ఇద్దరినీ అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు మీర్పేట్ సి ఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు. జల్సాలకు అలవాటు పడి తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న ఎ 1ముస్లిం షేక్ అమీర్ (25) బైక్ మెకానికల్ మహారాష్ట్రకు చెందిన వ్యక్తి , ముస్లిం ఎ 2 షేక్ ఫిరోజ్ (25) బాబా నగర్ మల్లాపూర్, బాలాపూర్ రంగారెడ్డి జిల్లా కు చెందిన వ్యక్తి, ఎ 3 అమీర్ (23) ఆటోనగర్ నిజాంబాద్ జిల్లాకు చెందిన వ్యక్తి అనే ముగ్గురిలో ఇద్దరినీ అరెస్ట్ చేయగా ఒకరు పరారీలో ఉన్నారన్నారు. ఫిర్యాదు మేరకు 11 లక్షలలో వారి వద్ద నుంచి 6.80 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపిన వివరాలు.. ఇంటికి తాళాలు ఉన్న ఇళ్లను చూసి చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ప్రజలందరికీ పోలీస్ సిబ్బంది సూచనలు... ఊర్లకు వెళ్ళేటప్పుడు ఇంటికి తాళం వేసి కర్టెన్ అదేవిధంగా ఇంటి ముందు బట్టలు గాని పాత చెప్పులు ఉంచండి. బయట గేటుకు లోపల నుండి తాళం వేయండి.ఇంట్లో ముందు గదిలో లైట్ వేసి ఉంచండి.మీరు ఊరికి వెళ్లేటప్పుడు మీకు నమ్మకమైన వారికి, స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వండి. దొంగలు సంచరిస్తున్న సమయంలో ఇంట్లో మనుషులు ఉన్నారని కొంతవరకు ఉపశమనం కలుగుతుంది సూచనలు తెలిపారు. మీర్పేట్ డి ఐ, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడకండి అండగా మేముంటాం

### పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం : మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్





కొత్తూర్, మేజర్‌న్యూస్(జనవరి 24):కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అన్నారు. . అధైర్య పడకండి అండగా మేముంటాం. మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ కార్యకర్తలను ఉద్దేశించి మనందరికీ పార్టీ అండగా ఉంటుందని, ప్రజల సహకారం కూడా తోడవుతుందని విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. బుధవారం కొత్తూరు మండలం బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో కొత్తూరు మండలంలో పాలు గ్రామాలలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మక్తగూడ, మల్లాపూర్, మల్లాపూర్ తండా, కోడిచెర్ల, తీగాపూర్, పెంజర్ల, సిద్దాపూర్, ఎస్.బి పల్లి తదితర గ్రామాలలో విస్తృతంగా పర్యటించి పార్టీ కార్యకర్తలతో, నాయకులతో మాట్లాడారు.అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు నాయకులను పరామర్శించారు. ప్రజల తీర్పును మనమందరం గౌరవించాలని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజల కోసం,ప్రజల పక్షాన నిలబడి ప్రతిపక్షాన ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ నాగార కుంట నవీన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చిర్ర మల్లయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మక్తగూడ సర్పంచ్ రాజు, మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, శ్రీరాములు, యువ నాయకులు శివ చారి, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పార్టీ మండల కో-ఆర్డినేటర్‌గా ఎం.డి అప్జల్ బేగ్‌నియామక పత్రం అందజేసిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 24): కాంగ్రెస్ పార్టీ కందుకూరు మండల కో-ఆర్డినేటర్ గా నేదునూరు గ్రామానికి చెందిన ఎండి. అప్జల్ బేగ్ నియమితులయ్యారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచెన్నగారి లక్ష్మా రెడ్డి చేతుల మీద కాంగ్రెస్ పార్టీ కో -ఆర్డినేటర్ గా నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా అంకితభావంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసినందుకుగాను నా పై నమ్మకంతో మండలకు కో- ఆర్డినేటర్ గా నియమించారని తెలిపారు. కందుకూరు మండలంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరిచి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపించడమే లక్ష్యం గా నాయకులు, కార్యకర్తల సమన్వయంతో పని చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్ రెడ్డి, బుక్క పాండు రంగా రెడ్డి, పాపగళ్ల రవీందర్, వరికుప్పల బాబు, వత్తుల నారాయణ, పాపగళ్ల రాజు, మహేశ్వరం మండలం నాయకులు అల్లే కుమార్, ఏపూరి నరసింహ, పోతర్ల తిరుపతయ్య, శ్రీను నర్సింహా, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నవతరం యూత్ అధ్యక్షునిగా మహేందర్ రెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్( జనవరి 22): కందుకూర్ మండల కేంద్రంలోని నవతరం యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా మాలే మహేందర్ రెడ్డి ఎన్నికయారు. బుధవారం యూత్ సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన అధ్యక్షుడినిగా ఎన్నుకున్నట్లు మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధ్యక్షుడిగా ఎన్నుకున్న యూత్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. యూత్ ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో మండల కేంద్రంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో యూత్ మాజీ అధ్యక్షులు తాళ్ల కార్తీక్, సౌడపు వెంకటేష్ గౌడ్, ఎండి.అజీజ్, బొక్క దీక్షిత్ రెడ్డి,దాచేపల్లి రఘు బాబు,వెంకటేష్,శివకుమార్ గౌడ్, సభ్యులు సతీష్, అండేకార్ శ్రీనివాస్ జీ, తల్లోజు వినోద్ చారి,సుధాకర్ రెడ్డి,నవీన్ కుమార్,టి.ప్రశాంత్ చారి,జంగా చారి,రవీందర్,శేఖర్,సాయి కుమార్,అఖిల్,చోటు, వంశీ, పృథ్వి, సాయి బాబా, ఫయాజ్,నితిన్, ముఖీమ్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సప్తగిరి కాలనీలో విశేష అన్న వితరణ



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 24); కాలనీలో విశేష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సప్తగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కాలనీలో గణపతి పూజ అమ్మవారి పూజ అనంతరం సీతారాముల వారి శోభాయాత్ర భజన కీర్తనలతో ఊరేగింపు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించినందుకు కాలనీ వాసులందరూ సప్తగిరి కాలనీ అధ్యక్షులు రుద్రా నర్సింగ్ రావుకి ధన్యవాదాలు తెలిపారు.

# యద్దేశ్చగా షెడ్ల నిర్మాణాలు

- టీఎస్ బీ-పాస్ తుంగలోకి....
- చోద్యం చూస్తున్న పంచాయతి అధికారులు
- ఫిర్యాదు చేసిన కనీసం స్పందించరూ, కేవలం నోటీసులతో సరి
- కీసర పంచాయతి ఆధాయానికి లక్షల్లో గండి...
- అంతా స్వంత జేబులోకేనని జోరుగా ప్రచారం



కీసర ప్రధాన చౌరస్తా గుట్ట దారిలో ప్రహరి లోపల ఏర్పాటు చేసిన షెడ్డు.

సూర్య క్రైం, మేజర్‌న్యూస్‌: కీసర గ్రామపంచాయతి పరిధిలో యద్దేశ్చగా అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో భారీ షెడ్ల నిర్మాణాలు విచ్చలవిడిగా పుట్టగోడుగులా వెలుస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు ఆరికట్టవల్సిన అధికారులు అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారు. దీంతో పంచాయతి ఆదాయానికి భారీ ఎత్తున్న గండిపడుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

కీసర ప్రధాన చౌరస్తా అనుకొని గుట్ట దారిలో ప్రహరి నిర్మించి లోపల కమర్షియల్ షెడ్డును రాత్రికి రాత్రి ఫ్లాట్ యజమానులు ఏర్పాటు చేసుకుంటున్నారు. కీసరగుట్ట దారిలో పెద్దమ్మ ఆలయం వద్ద సమీపంలోనున్న పెట్రోల్ బంక్ ఎదురుగానున్న వ్యవసాయ ఖాళీ స్థలాల్లో విచ్చల విడిగా గ్యారేజీలు, షెడ్లు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న పంచాయతి కనీసం స్పంధించకపోతుండటం గమనార్హం.

**ఆరు గ్యారె ంటీల ఆల్‌లైన్ ఏంట్రీ అంటూ బుకాయింపు...**

అక్రమ నిర్మాణాలపై స్థానికులు పంచాయతి అధికారులకు ఫిర్యాదు చేస్తే తాము రాష్ట్ర సర్కార్ తీసుకువచ్చిన ఆరుగ్యారేంటీల ఆన్‌లైన్ ఏంట్రీలలో బీజీగా ఉన్నాం, హరితహారం మొక్కల పెంపకంలో చాలా బీజీగా ఉన్నామంటూ భూకాయిస్తున్నారు. అక్రమ నిర్మాణాదారులకు ఆ ఆదికారులు, పాలకులే మా పనులు పూర్తయేలోపు షెడ్లు నిర్మించుకోవాలని నిర్మాణదారులకు సలహాలు, సూచనలు ఇస్తూ వారికి అండదండగా ఉంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతి పరిధిలో ఎక్కడైన అక్రమ నిర్మాణాలు, షెడ్లకు నామమాత్రంగా నోటీసులిచ్చి మమ అనిపిస్తారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నోటీసులు సరే మరి చర్యలేవి అని గ్రామస్థులు వారిని ప్రశ్నిస్తే నోటీసులిచ్చాం..ఇక మా చేతుల్లో ఏం లేదు అంటూ దాటవేసే ధోరణి ఆవలంభిస్తున్నారని...కానీ పేదలు చిన్న నిర్మాణం చేపడితే గద్దలు వచ్చి వాలిపోయే అధికారులు వీటిపై చర్యలు తీసుకోవడంపై తాత్సరం చేయడంలో అంతర్యం ఏంటనేది ఆర్థం చేసుకోవచ్చు. పంచాయతి పరిధిలోని ప్రభుత్వ పాఠశాల వెనుక భాగంలోని బంజర్ దోడ్డి గ్రామకంఠం ఖాళీ స్థలంలో కొందరు వ్యక్తులు కబ్జా చేసి అక్రమంగా రూంలను నిర్మిస్తున్నారు. కీసర ప్రధాన చౌరస్తా వద్ద గుట్ట దారిలో ఓపెన్ ప్లాట్‌కి కనీసం ఎల్‌ఆర్‌ఎస్ కూడా చెల్లించకుండా ప్రహరిని నిర్మించి లోపల షెడ్డును ఏర్పాటు చేస్తున్నారు. కీసరగుట్ట దారిలో పెద్దమ్మ ఆలయం సమీపంలోని పెట్రోల్ బంక్ ఎదురుగా వ్యవసాయ పోలాల స్థలాల్లో విచ్చలవిడిగా షెడ్లు ఏర్పాటు చేస్తున్నారని భూయజమానులు అటు రైతుబంధులు తీసుకుంటూనే ఇటు ఖాళీ స్థలంను లీజుకు ఇస్తున్నారంటూ పంచాయతి కార్యదర్శికి పలువురు స్థానికులు ఫిర్యాదు చేసిన కాని కనీసం స్పంధించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కార్యదర్శికి, బిల్ కలెక్టర్లకు ఆ షెడ్ల నిర్మాణారులు అమ్యాయ్యాలు అప్పుజెప్పడంతోనే అటువైపు కన్నెత్తి చూడటం లేదని తీవ్రమైన విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వారిని అడిగే వారు లేక అక్రమ షెడ్లు పుట్టగోడుగుల్లా వెలుస్తున్నాయి బిల్ కలెక్టర్లు వారిస్థాయిలో చేతివాటం ప్రదర్శిస్తూ తప్పుడు సమాచారం ఉన్నతాధికారులకు ఇవ్వడంతో తప్పుదోవ పడుతుండవచ్చని స్థానికులు వాపోతున్నారు. ఏ నిబంధనల ప్రకారం రేకుల షెడ్డును నిర్మించుకోవచ్చో, నిర్మిస్తున్న షెడ్లలో వేటిని ఏర్పాటు చేసుకోవచ్చు వివరాలు అధికారులు వెల్లడించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**అక్రమ నిర్మాణాలు, షెడ్లతో పంచాయతి ఆధాయానికి భారీగా గండి...**

కీసర గ్రామ పంచయతి పరిధిలో జరుగుతున్న అక్రమ షెడ్ల నిర్మాణాల నియంత్రణలో అధికారులు పూర్తిగా విఫలమైన్నట్లు తెలుస్తుంది. ఆ నిర్మాణాలతో పంచాయతికి రావాల్సిన ఆదాయానికి భారీ గండి పడతుంది. కంచె చేసు మేసిన చందంగా ప్రభుత్వ ఆదయాన్ని రాబట్టే అధికారులు...ఆదాయాన్ని కాజేసే పనిలో పడ్డారని వార్తలు వినిపిస్తున్నాయి. అక్రమార్కులకు కేవలం నోటీసులు మాత్రమే జారీ చేయడం తప్ప కనీసం చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడంపై జిల్లా కలెక్టర్ కీసర పంచాయతి పరిధిలో జరుగుతున్న ఈ వ్యవహారాలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోని పంచాయతి ఆదాయాని కాపాడాలని అక్రమ షెడ్లను తోలగించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# చిన్న గ్రామపంచాయితీలతోనే పల్లెలు అభివృద్ధి

- చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య
- దాతాపూర్, గొల్లగూడ, ముబారక్‌పూర్,నారేగూడల్లో నూతన పంచాయతీ భవనలు ప్రారంభం



పంచాయతి భవనాలను ప్రారంభిస్తున్న ఎంపి,ఎమ్మెల్యే.

నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (జనవరి24):చిన్న గ్రామ పంచాయతీలతోనే పల్లెలు అభివృద్ధి చెందుతాయని చేవెళ్ల ఎంపి డా.గడ్డం రంజిత్ రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యలు తెలిపారు.బుధవారం వారు మండల పరిధిలోని దాతపూర్, ముబారక్‌పూర్,గొల్లగూడ, నరేగూడ గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సభల్లో వారు మాట్లాడుతూ.... చిన్న గ్రామపంచాయతీలతో నే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసి పరిపాలన సౌలభ్యం కోసం పంచాయతీ భవనాలను నిర్మాణం కోసం నిధులను ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాంరెడ్డి, నాగిరెడ్డి, ప్రశాంత్ గౌడ్, మల్లారెడ్డి,ఆనంద్ రెడ్డి, బుచ్చయ్య, కృష్ణ రెడ్డి, ప్రభాకర్, శివరాజ్, బాలిరెడ్డ్, ప్రకాశం, బుక్క పతి ,మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి, సర్పంచ్‌లు బలవంత్ రెడ్డి, బాలమణి బొబ్బిలిగామ శ్రీనివాస్ గౌడ్, పర్మయ్య, అజయ్ కుమార్, సుధాకర్ రెడ్డి, విమల రంగారెడ్డి, ఎంపీటీసీ లు పద్మ నాగిరెడ్డి, ఎంపీడీఓ సుమిత్రమ్మ, ఎంపీవో విజయ్ కుమార్, మండల విద్యాధికారి గోపాల్, ఏ ఈ లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్‌లు వార్డ్ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పంచాయతి భవనాలను ప్రారంభిస్తున్న ఎంపి, ఎమ్మెలే.

# ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 24)ః దోమ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.శ్రీకాంత్ రెడ్డి. వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని దోమ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. టిఆర్‌ఆర్ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో పరిగి ప్రజలు అందరూ బాగుండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని మన ప్రియతమ నాయకుడు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తన నివాసంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈనెల 28 తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు హెల్త్ క్యాంపు ఉంటుందని పరిగి నియోజక ప్రజలందరు ఎటువంటి ఆరోగ్యకరమైన సమస్యలు ఉన్న ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి నివాసంకు రావాలని తెలిపారు.



# 108 వాహనం ఆకస్మిక తనిఖీ



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 24)ఃకుల్కచర్లలో 108 వాహనాన్ని ప్రోగ్రాం మేనేజర్ వసంత పాపయ్య బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వాహనం లోని ప్రాథమిక చికిత్స పరికరాలు, మెడికల్ కిట్లు, ఇతర రికార్డులను పరిశీలించారు. అత్యవసర సేవలు అందిస్తున్న 108 వాహనంలో మరింత మెరుగ్గా స్పందించి అమాయకుల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉంటుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఎంఈ విఘ్నేశ్వర్, ఈఎంటి నరేష్, పైలట్ నర్సింలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్‌ను సన్మానించిన యం.కృష్ణంరాజు

## నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్‌ను మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని వినతి



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 24): కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన ఇంచార్జ్ దీపాదాస్ మున్షీని కొడంగల్ పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాతరి కృష్ణంరాజు సన్మానించారు. బుధవారం హైదరా బాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దీపాదాస్ మున్షీని మర్యాద పూర్వకంగా శాలువాతో సన్మానించినట్లు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను గడపగడపకు తీసుకెళ్తూ రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాల గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశ నిర్దేశం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతీ పార్లమెంట్ స్థానంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఎంపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పని చేయాలని సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానాన్ని మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షితో కోరినట్లు కృష్ణంరాజు తెలిపారు.

# పదో తరగతి ఉర్దూ మీడియం విద్యార్థులకు గైడ్‌లు పంపిణీ



పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మొహ్మద్ ముబీన్

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 24): పదో తరగతి ఉర్దూ మీడియం విద్యార్థులకు ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ ఆధ్వర్యంలో బహదూర్‌పూర ఎమ్మెల్యే మొహ్మద్ ముబీన్ పంపిణీ చేశారు. బుధవారం కొడంగల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు 'ఆల్ ఇన్ వన్' గైడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుతూ తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ అహ్మద్, ఎండీ.మజహర్, ఎండీ.కరీం, సయ్యద్ ముస్తఫా, షేక్ అహ్మద్, ఖల్లుభాయి, ఆబీద్, రుమాన్, షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను బాగా చదివించాలి : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచనలత



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 23) :ఆడపిల్లలను బాగా చదివిస్తే ఉన్న స్థాయికి చేరుకుంటారని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచనలత అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడుతూ.... తల్లిదండ్రులు మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను కూడా చదివించాలని సూచించారు. సెల్‌పోన్, చాటింగ్‌లకు ఆడపిల్లలు దూరంగా ఉండాలన్నారు. సమాజంలో మహిళలు, పురుషులు ఇద్దరు సమానమే, మహిళలపై వివక్ష చూపొద్దని సూచించారు. బాలికల సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త అనురాధ, అధ్యాపకులు రూప్నారవీంద్రన్, షేక్ మహబూబ్, రవీందర్, రాగిణి, స్వర్ణలత, సతీష్ తదితరులు ఉన్నారు.

## మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా పాండయ్య



మహేశ్వరం, మేజర్ న్యూస్ (జనవరి 24): మండలంలోని అమీర్ పేట్ గ్రామ మున్నూరుకాపు సంఘం నూతన అధ్యక్షుడిగా వాడికల పాండయ్యని ఏకగ్రీవంగా ఏనుకోవడం జరిగింది. బుధవారం ఆమీర్ పేట్ లో మున్నూరు కాపు సంఘం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు,మాజీ కార్యవర్గ సభ్యులు, మూన్నురు కాపు పెద్దలు పాల్గొన్నారు.

## సీఐని సన్మానించిన కాంగ్రెస్ నేతలు



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 24): ఇబ్రహీంపట్నం నూతన సీఐ నీ సన్మానించి న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలిస్ స్టేషన్ లో నూతనంగా భాధ్యతలు తీసుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ను కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్బురు పాండు, లక్ష్మీపతి, సంతోష్, రమేష్, తిరుమలేష్,భాను, వెంకటేష్ తదితలు పాల్గొన్నారు.

## నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్ట్ లెవల్-2లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 23) : దేశవ్యాప్తంగా జరిగిన క్యాట్ ఒలంపియాడ్ రెండవ లెవల్ పరీక్షలో సన్‌సిటీ బ్రాంచ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించడం సంతోషంగా ఉందని అమీర్‌పేట్ జోన్ ఏజీఎం శివరామకృష్ణ తెలిపారు. ఇటీవల 6 వ తరగతి నుంచి 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షల నిర్వహించగా శ్రీ చైతన్య సన్‌సిటీ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారన్నారు. వరుసగా క్యాష్ ప్రైజ్‌లు 14 మంది, మెడల్స్ 50 మంది మెరిట్ సర్టిఫికేట్స్ 39 మంది సాధించార ని తెలిపారు. మెరిట్ సాధించిన విద్యార్థులను పాఠశాల అసెంబ్లీలో ప్రిన్సిపల్ అనీస్, జోన్ కో ఆర్డినేటర్ రాజ్‌కుమార్, డీన్ వంశీధర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డీన్ సుగుణాకర్, ఒలంపియాడ్ ఇంచార్జ సమరసింహారెడ్డి తదితరులు పాల్గొని అభినందించారు.

## వికసిత భారత్ సంకల్ప యాత్ర

### అవగాహన సదస్సు విజయవంతం



కేశంపేట్ మేజర్ న్యూస్ (జనవరి 24): మండల పరిధిలోని కొండారెడ్డి పల్లి గ్రామం లో బుధవారంభారత ప్రభుత్వం శ్రీ నరేంద్ర మోడీ పథకాలు ప్రతి ఒక్క పేద మహిళలకు రైతులకు అభివృాఎద్ధి సంక్షేమ పథకాలు అందాలని ఈ పథకాలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె అంజయ్య గ్రామ సర్పంచ్ స్వాతి బాలిశ్వర్ యువ మోర్చా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్క్యానం ఉదయ్ కుమార్ గౌడ్ పంచాయతీ సెక్రెటరీ మరియు డిప్యూటీ సర్పంచ్ వార్డ్ మెంబర్స్ అగ్రికల్చర్ ఆఫీసర్స్ బ్యాంక్ ఎంప్లాయిస్ హెల్త్ డిపార్ట్మెంట్ మరియు రైతులు మహిళలు పాల్గొన్నారు.

## డీఎంఏగా బాధ్యతలు చేపట్టిన దివ్యకు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ మున్సిపల్ కమిషనర్స్ అసోసియేషన్ సభ్యులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 23) : డైరెక్టర్ మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్‌గా బాధ్యతలు చేపట్టిన డి.దివ్యకు తెలంగాణ మున్సిపల్ కమి షనర్స్ అసోసి యేషన్ సభ్యులు శుభా కాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కే.కృష్ణ మోహన్‌రెడ్డి, ఎండీ సాబేర్ అలీ, బీ.శరత్‌చంద్ర, పీ.శ్రీధర్, ఇతర కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ దినోత్సవం జయప్రదం చేయండి-ఆర్డీఓ అనంతరెడ్డి



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 24): నేడు జరిగే జాతీయ ఓటర్ దినోత్సవాలను జయప్రదం చేయాలని ఆర్డీవో అనంతరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నియోజకవర్గంలో జరపాలని భారత ఎన్నికల కమిషన్ పిలువు మేరకు నియోజకవర్గంలో ఓటర్ల దినోత్సవం వేడుకలు జరువుతున్నట్లు తెలిపారు. ఈ ఓటర్ల దినోత్సవ నేపథ్యం అనుకూలంగా (నథింగ్ లైక్ ఓటింగ్ ఐ ఓట్ ఫర్ షూర్ ) అనే విధంగా నియోజకవర్గంలో ర్యాలీలు, వ్యాసరచన, పాటలు, పెయింటింగ్, చిత్రలేఖన వంటి పోటీలు నిర్వహించలని తాసిల్దార్లకు మండల విద్యాధికారులకు బూత్ లెవెల్ అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ వేడుకల అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ నిర్వహించాలని సూచించినట్లు తెలిపారు. ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బీజేఎంసీ సర్వే నెంబర్ 67లో నిర్మిస్తున్న అనుమతులు, ఎన్‌ఓసీ కాపీలను అందజేయాలి : నవీన్‌కుమార్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 23) : ప్రజలు పన్నుల రూపంలో కట్టి ధనాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు దుర్వినియోగం చేస్తున్నారని కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు నవీన్ ముదిరాజ్ ఆరోపించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గిరిధారి కన్‌స్ట్రక్షన్ కంపెనీకి సంబంధించిన పర్మిషన్ పేపర్స్, బీజేఎంసీ ఎన్‌ఓసీ కాపీలను అందజేయాలని కిస్మత్‌పూర్ నివాసి ఎం.నవీన్‌కుమార్ బీజేఎంసీ కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. స్థానికంగా సర్వే నెంబర్ 67 లో నిర్మితమవుతున్న అనుమతులు, ఎన్‌ఓసీ కాపీలను అడిగినట్లు తెలిపారు. గిరిధారి కన్‌స్ట్రక్షన్స్ వారికి కార్పోరేషన్ నిధుల నుంచి రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సదుపాయం కల్పించారని, ఈ మేరకు పలు అనుమానాలు ఉన్నాయని ఉద్ఘాటించారు. ఈ విషయం ప్రజలకు అందరికీ తెలియజేయాల్సిన బాధ్యతు తనపై ఉందని, వీటిపై పూర్తి సమాచారాన్ని అందించాలని కమిషనర్‌ను కోరినట్లు వివరించారు. ఈ మేరకు అధికారులు పరిశీలిస్తామని తెలిపినట్లు నవీన్‌కుమార్ వివరించారు.

## అన్నదాన ప్రభువు భజరంగ్ మహారాజ్ మృతి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 23) : కరోనా కష్టకాలంలో ప్రతి రోజు పేదలకు అన్నదానం చేసిన అన్నదాన ప్రభువు భజరంగ్ మహారాజ్ తుదిశ్వాస విడిచారు. గురువారం ఆలయన తుల్జారాంబాగ్‌లో గుండెపోటుతో స్వర్గస్తులైనారు. కరోనా అనంతరం ఆయన సేవలకు గాను మణికొండ మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు సైతం లభించింది. వారి సేవా దృక్పథం చిరస్మరణీయమని స్థానికులు తెలుపుతున్నారు. గురువారం ఆలయ ప్రాంగణంలో వందల మందికి అన్నదానం చేసిన మహోన్నత వ్యక్తి అని వ్యాఖ్యానించారు.

## కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలి

### రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం సుమన్ గౌడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి24):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లి గ్రామంలో 99/1 సర్వే నెంబర్ లోని కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమినీ కబ్జా నుంచి కాపాడాలని గ్రామానికి చెందిన టిటిడి ఎల్ఏసి మెంబర్ గుర్జని సుమన్ గౌడ్ కోరారు. రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారినీ టి.ఎల్ సంగీతకు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుమన్ గౌడ్ మాట్లాడుతూ. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామం 99/1 సర్వే నెంబర్ లోని స్థలంలో ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టారన్నారు. ఈ విషయంలో పలుమార్లు అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. గత నెలలో కొన్నింటిని మాత్రమే అధికారులు కూల్చివేశారన్నారు. మిగిలిన వాటిని కూడా వెంటనే కూల్చివేయాలని కోరారు. అధికారులు స్పందించకుంటే లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తానని ఆయన వెల్లడించారు.

## మతిస్థిమితం లేని మహిళ పునరావాస కేంద్రానికి తరలింపు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 24 )ఎక్కడినుంచో తప్పిపోయి వచ్చిన మతిస్థిమితం లేని మహిళ ఆమనగల్ బస్టాండ్ ఆవరణలో తారసపడింది. విషయం తెలుసుకున్న ఆమనగల్లు పోలీసులు ఆమెను చేరదీసి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నం చేశారు. ఆమె పేరు సత్యమ్మ అని మాత్రమే చెబుతుండడంతో పోలీసులు చేసేదేమి లేక ఆమెను రాజేంద్రనగర్ లోని మహిళా పునరావాస కేంద్రానికి తరలించినట్లు ఆమనగల్ ఎస్సై బలరాం నాయక్ తెలిపారు.

# రైతులు అధిక లాభాలు పొందే విధంగా అధికారులు కృషి చేయాలి








*మొదటిపేజీ తరువాయి...*

రైతులకు మామిడి సాగు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ బి.నీరజ ప్రభాకర్, శాస్త్రవేత్తలు, అధికారులతో జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యానవన పంటల సాగులో సైంటిస్టుల, అధికారుల సలహా సూచనలు తీసుకుంటూ పంటల దిగుబడులను పెంచుకుంటూ లాభాల బాటలో కొనసాగాలన్నారు. వికారాబాద్ ప్రాంతం అన్ని పంటలను సాగు చేసేందుకు అనుకూల వాతావరణం ఉందని రైతులు ఉద్యాన పంటలు సాగు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన పంటల సాగుకై ప్రాధాన్యత ఇస్తుందని, ఇప్పటికే జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రం స్థాపించేందుకు భూమి సేకరణకు సిద్ధమవుతుందని తెలిపారు. భవిష్యత్తులో వికారాబాద్ జిల్లా అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని ఉద్యానవన పంటలో భాగంగా కూరగాయలు, పండ్లు, పూల తోటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఇప్పటికే జిల్లాలో 13వేల ఎకరాల విస్తీర్ణంలో మామిడి సాగు జరుగుతుందని తెలిపారు. ఉద్యానవన పంటల సాగుకై జిల్లా యంత్రాగం పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. అనంతగిరి రైతు ఉత్పత్తి సంస్థను ఏర్పాటు చేసి మామిడి పండ్లను దేశ, విదేశాలకు కూడా ఎగుమతి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

★జిల్లాలో కూరగాయల సాగుకు కృషి చేయాలి: వైస్ ఛాన్సలర్ నీరజ ప్రభాకర్

ఉద్యానవన పంటలతో పాటు జిల్లాలో కూరగాయల సాగుకు హాలో అధికారులు, రైతులు కృషి చేయాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ బి. నిరజా ప్రభాకర్ సూచించారు. హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న వికారాబాద్ జిల్లాలో కూరగాయలు, పూలు, పండ్ల సాగు విస్తీర్ణం పెంచాలని ఆమె తెలిపారు. అదేవిధంగా అంతర్ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని ఆమె సూచించారు. యువ రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉద్యానవన సాగుకు ముందుకు వెళ్లాలని సూచించారు. ఉత్తర భారతదేశానికి, ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా పంటల సాగును పెంచే దిశగా ఉండాలని తెలిపారు. రైతుల బిడ్డలుగా ఉండి వారసత్వంగా వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆమె సూచించారు. తక్కువ వనరులతో ఎక్కువ లాభం పొందే ఉద్యానవన పంటలను సాగు చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆమె అన్నారు. పంటలు వేసే క్రమంలో ఒకే పంటను ఎక్కువ మోతాదులో వేయకుండా దఫా దఫాలుగా వేయాలని ఆమె సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ సంచాలకులు భగవాన్ , అపెడ ఏజీఎం ఆర్.పి. నాయుడు, ఉపసంచాలకులు మధుసుదన్, ఎఫ్ పి ఓ డైరెక్టర్ సుబ్బారెడ్డి, ఏ ఆర్ ఫామ్ ఎండి మమ్మద్ రఫీ, ఉద్యానవన శాఖ అధికారులు కమల, వైజయంతి, అర్చన, విజయ్ కుమార్, బ్యాడ్మింటన్ జాతీయ క్రీడాకారిణి గుత్తా జ్వాలా, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్ల దందా

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 24) :మేడ్చల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. అడిగినంత ఇస్తే కానీ ఇళ్లు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కావడం లేదు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ముడుపులను పుచ్చుకుంటున్నారు. అన్నీ సక్రమంగా ఉన్నా.. ఏదో ఒక తిరకాసు పెడుతూ మండల పరిధిలో ఏ రిజిస్ట్రేషన్ జరిగిన రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు, కొన్ని పెద్ద రిజిస్ట్రేషన్లపై ఏకంగా రూ.లక్షపైనే దండుకుంటున్నట్లు సమాచారం. రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటు సబ్ రిజిస్ట్రార్, కార్యాలయ సిబ్బందికి తమ తమ వాటా ముట్టజెప్పితేనే రిజిస్ట్రేషన్ పని పూర్తవుతోంది. అడిగినంత ముడుపులు అప్పజెప్పకపోతే రిజిస్ట్రేషన్ పనులు నిలిపివేస్తారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సబ్ రిజిస్ట్రార్ డాక్యుమెంట్ రైటర్లను ఏజెంట్లుగా పెట్టుకొని దందా సాగిస్తున్నారనే ఆరోపణలున్నాయి. మొత్తంగా పైసలిస్తే కానీ.. పనికావడం లేదు. పని త్వరగా పూర్తి కావాలంటే అధికారుల చేతులు తడపాల్సిందే. అసలు ఎలాంటి రిస్క్ లేకుండా పేపర్ వర్క్ ప్రశాంతంగా అయిపోవాలంటే మధ్యవర్తులను సంప్రదించాల్సిందే. ప్రతీపనికి రేటు ఫిక్స్ చేసి మరీ కార్యాలయ అధికారులు మధ్యవర్తులను నియమించుకుని అడ్డగోలుగా దండుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొత్తంగా మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మూడు లంచాలు.. ఆరు అక్రమాలుగా అవినీతి వర్ధిల్లుతోందని పలువురు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలో వివిధ సేవలకు సమయపాలన లేకపోవడం గమనార్హం. భూముల దస్తావేజుల రిజిస్ట్రేషన్లు చేసేందుకు గరిష్టంగా 24 గంటల సమయం పడుతుండగా, కంప్యూటరైజ్డ్ ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) జారీకి గంట, అలాగే ఈసీ నకలు మ్యానువల్‌గా ఇచ్చేందుకు 24 గంటలు, పెళ్లిళ్ల రిజిస్ట్రేషన్‌కు గంట, పెండింగ్ డాక్యుమెంట్లు ఇచ్చేందుకు ఒక రోజు, పెండింగ్ డాక్యుమెంట్లు సెక్షన్ 47–ఏ కింద జారీ చేసేందుకు 7 రోజులు, భూముల మార్కెట్ వాల్యువేషన్ సర్టిఫికేట్లు ఇచ్చేందుకు గంట సమయం కేటాయిస్తూ సిటిజన్ చార్టులో పేర్కొన్నారు. అయితే ఇవ్వన్ని నామమాత్రమేనని ముడుపులు ఇస్తే గంటకు అందాల్సిన డాక్యుమెంటు వెంటనే దొరుకుతుందనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. లేకుంటే రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని మేడ్చల్ పట్టణంతో పాటు మండల ప్రజలు పేర్కొనడం గమనార్హం.

చేయి తడపాల్సిందే...:

మేడ్చల్ మండల కేంద్రంలో ఇబ్బడి ముబ్బడిగా వెంచర్లు వెలుస్తున్నాయి. వీటిలో అనుమతులు ఉన్నా లేకున్నా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులకు కాసులు కురిపిస్తోంది. ప్లాట్‌కు రూ.10 వేలు ఇస్తే చాలు, అభ్యంతరాలు లేకుండా, నిబంధనలను తుంగలో తొక్కి, ఎంచక్కా రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు సమాచారం. కార్యాలయంలో చేయి తడపందే ఏ పనీ జరగడం లేదు. భూములు, స్థలాలు, ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు రూ.లక్షకు రూ.2 వేల వంతున రేటు నిర్ణయించి వసూలు చేస్తున్నట్లు సమాచారం. అంతా దళారుల ద్వారానే ఈ వ్యవహారం నడుస్తుండటం గమనార్హం. డాక్యుమెంటు విలువ పెరిగే కొద్దీ మామూళ్లు కూడా పెంచి గుంజుతున్నట్లు తెలుస్తోంది. స్థలాల రిజిస్ట్రేషన్లలో ఒక్కో ప్లాటుకు రూ. 3వేల నుంచి రూ.10వేల వరకు వసూలు చేస్తుండటం గమనార్హం. అనుమతుల్లేని వెంచర్ల ప్లాటుకు అయితే రూ.15వేలకు పైమాటేనట. ఇలా ప్రతి నెలా రూ. లక్షల మాముళ్లు అధికారుల జేబుల్లోకి వెళ్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక నాన్ లే అవుట్ ప్లాట్లకు ఎల్‌ఆర్‌ఎస్, లింక్ డాక్యుమెంట్లు లేకున్నా రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లుగా ఆరోపణలున్నాయి. అంతేగాకుండా చెరువు, అసైన్డ్ భూములకు సంబంధించి అక్రమ లే అవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం గమనార్హం. రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పాటు కొంతమంది ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లుగా ఉన్నతాధికారులకు చెబుతున్నా... గట్టి మాముళ్లు అందడంతో వారి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోవడంతో గతంలో వెంట వెంటనే అధికారులు సస్పెండ్ అయ్యారు.

కార్యాలయంలో రైటర్ల హవా...:

మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులు హల్చల్ చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ చేసే క్యాబిన్లలో కూర్చుంటూ రేట్లు ఫిక్స్ చేస్తుండటం గమనార్హం. కార్యాలయంలో అధికారులకన్నా.. రైటర్ల హడావుడే ఎక్కువగా కనిపిస్తుండటం విశేషం. రిజిస్టేషన్ కార్యాలయం సమీపంలో అనధికారికంగా ఆఫీసులను ఏర్పాటు చేసుకున్న కొంతమంది రైటర్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. కొనుగోలు, అమ్మకందారుల డాక్యుమెంట్లను రెడీ చేయాల్సిన రైటర్లు సబ్రిజిస్ట్రార్ సిబ్బందికి అదనపు ఆదాయ వనరుగా మారారు. అక్రమాలు బయట పడకుండా సిబ్బంది తప్పులు ఎవరికీ కనపడకుండా చూడడంలో వీరే అధికారులకు అన్ని విధాలుగా రక్షణగా ఉంటున్నట్లు సమాచారం. వారిని కాదని నేరుగా కార్యాలయంలో అధికారులను సంప్రదించినా పనులు కావని, ఫైళ్లు కదలవని కొంతమంది అనుభవపూర్వకంగా చెబుతుండటం గమనార్హం. అధికారులు కొర్రీలు పెడుతూ పార్టీలను తిప్పించుకుంటారు. సబ్ రిజిస్ట్రార్ల వ్యవహారంపై దృష్టి సారించాల్సిన ఉన్నతాధికారులు కార్యాలయానికే పరిమితమవుతున్నారనే కార్యాలయంలో ఉండే కిందిస్థాయి సిబ్బంది చెప్పడం విడ్డూరం. సబ్ రిజిస్ట్రార్లపై ఫిర్యాదులు వచ్చినా కొంతమంది తొక్కిపెడుతున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలి.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 22): మణికొండ మున్సిపల్‌లోని చెట్ల కొమ్మలను కత్తిరించడం వలన పుప్పాల గూడా సబ్‌స్టేషన్ నుండి సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా అల్కాపూర్‌లోని క్యూ క్యూ కాలనీ, సైలా, పెంటయ్య నగర్, కెఎన్‌ఆర్ హిల్స్, డైమాండ్ హిల్స్, వినాయక నగర్ ఫేజ్ 2లో ఉదయం 10 నుండి 11.00 వరకు మరియు గ్రీన్‌స్పేస్, ఎ జి ఎల్ బెల్ట్, బిఆర్‌సి, వినాయక నగర్, సాయి గౌతమ్ కాలనీ, సాయి చంద్ర కాలనీలో 11 నుండి 11.30 వ రకు మరియు కెపిఆర్ కాలనీ, పోచమ్మ కాలనీ, మణికొండ గార్డెన్ కాలనీలో మధ్యాహ్నం 2 నుండి 4 వరకు విద్యుత్ అంతారాయం ఉంటుందని విద్యుత్ అధికారులు తెలిపారు.

# నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 24); విద్యుత్తు ఉండని ప్రాంతాలు. ఈనెల 25వ తేదీన గురువారం 33/11 కెవి సబ్ స్టేషన్ అల్మాస్గూడ ప్రాంతంలో పెరిగిన చెట్ల కొమ్మలు కొట్టి వేస్తున్న నేపథ్యంలో గురువారం నాడు విద్యుత్తు సౌకర్యం నిలిపివేయడం జరుగుతుందని ఇందుకు ప్రజలు తమకు సహకరించాలని ఏఈ ఆపరేషన్ లెనిన్ నగర్ ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి నంది హిల్స్ ఫీడర్, ప్రశాంతి హిల్స్ కాలనీ, కేశవరెడ్డి నగర్ కాలనీ, అల్మాస్గూడ, శివ సాయి నగర్, ఆర్ జికె కాలనీ సి ఎం ఆర్ ఫీడర్, తిరుమల నగర్ వివేక హిల్స్ మధుర నగర్ సి ఎం ఆర్ సి వై ఆర్ కాలనీ శివ సాయి నగర్ అల్మాస్గూడ రాజీవ్ గృహకల్ప శ్రీ శ్రీ హోమ్స్ నంది హిల్స్ ప్రశాంతి హిల్స్ మారుతీ నగర్ సాయి కృష్ణ ఎన్క్లేవ్ మధురాపురి కాలనీ గాంధీ నగర్ సీతా మెడోస్ వెంకటాద్రి నివాస్ ఈ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలందరు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

# రాగ ద్వేషాలు లేని రాహుల్ మాటలు విశ్వాసాన్ని కల్పిస్తున్నాయి

**- రాష్ట్రంలోని బీసీల శక్తికి భయపడే బీజేపి బీసి సిఎం అన్నది - బీసీల కుల గణన చేస్తానన్న రాహుల్ తన మాట నిలబెట్టుకోవాలి - అన్ని రంగాల్లో బీసీలకు అన్యాయం జరుగుతుంది - తన ఉద్యమాలతోనే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్‌లు - బీసీల భవిష్యత్ వారి ఓటులోనే ఉంది,వారు ఓటు విలువ తెలుసుకోవాలి - కేంద్రం పై ఓత్తిడి తెచ్చేందుకు ఫిబ్రవరి 5,6 తేదీల్లో ఛలో డిల్లీ - బీసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షులు,ఎంపి ఆర్.కృష్ణయ్య**

హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : బీసీల కులగణన ,విద్యా ,ఉద్యోగాలలో బీసీల జనాభా ప్రకారం తమ ప్రభుత్వపాలనలో అవకాశాలు కల్పిస్తామన్న రాగ ద్వేషాలు లేని కాంగ్రెస్ అధినేత రాహుల్ మాటలు తమకు విశ్వాసాన్ని కల్పిస్తున్నాయని బీసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షులు ,ఎంపి ఆర్.కృాఎష్ణయ్య పేర్కొన్నారు.ఈమేరకు బుధవారం బషీర్బాగ్‌లోని దేశోద్ధారక భవనంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.హను మంతురావు, సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృాఎష్ణ,విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు అంజిలతో కలిసి బీసి సమస్యల పై ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మిలిటెంట్ పోరాటాల ద్వారానే ప్రభుత్వాలు దిగివస్తాయని,ఆ దిశగా బీసి డిమాండ్ల సాధన కొరకు పోరాటం చేసేందుకు అందరూ సిద్దంగా ఉండాలని పిలువు నిచ్చారు.బీసీల డిమాండ్ల సాధనకోసం కేంద్రం పై ఓత్తడి పెంచేందుకు రానున్న ఫిబ్రవరి 5,6 తేదీల్లో చేపట్టే ఛలో డిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు.బీసీలు తమ ఓటు విలువ తెలుసుకోవాలని, తమ భవిష్యత్ ఓటులోనే ఉందని వెల్లడించారు..కుల ,మతాలకు ఓట్లు వేసే రోజులు పోవాలని...,మన పిల్లల భవిష్యత్ మనం వేసే ఓటులోనే ఉందని పేర్కోన్నారు.తన నలభై ఏండ్ల ఉద్యమాల ఫలితంగానే ఉచిత హాస్టల్లు,స్కాలర్ షిప్స్, గురుకులాలు,స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలవుతున్నాయని చెప్పారు.పార్లమెంట్ పై కట్టలతో దాడి చేసేందుకు బీసీలు సిద్దంగా ఉండాలని కోరారు.అన్ని రంగాల్లో బీసీలకు అన్యాసం జరుగుతుందని అన్నారు.జాతి బాగుపడాలంటే రాజ్యాధికారం ఒక్కటే మార్గమని గుర్తు చేశారు.తమ ఉద్యమం చివరకు దశకు చేరిందని,బీసీల కులగణన,పార్లమెంట్‌లో బీసి బిల్లు పెట్టే పార్టీలకే రానున్న ఎన్నికల్లో మద్దతు ఉంటుందని గంటాపథంగా వెల్లడించారు.అనంతరం సీనియర్ నాయకులు వి.హనుమంతరావు మాట్లాడుతూ... బీసీల్లో ఐక్యతా లోపం కారణంగానే హక్కులు నెరవేరడం లేదని అన్నారు.తాను ఓబీసి కమిటి మెంబర్‌గా ఐఐటి ,ఐఐఎం,లలో సోనియమ్మ చలువతో దేశ వ్యాపితంగా బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయించానని తెలిపారు.రాహుల్ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేసిన పాదయాత్ర మూలంగానే అట్టడుగు ప్రజల సమస్యలు తెలుసుకోని బీసి కులగణన హామి ఇచ్చాడని తెలిపారు.తనను ముఖ్యమంత్రి కాకుండా ఆనాటి అగ్రకుల నాయకులు అడ్డుకున్నారని గుర్తు చేశారు.

సూర్య



# బాలికలకు ప్రభుత్వం అన్ని రకాలుగా సేవలందిస్తుంది

## జిల్లా సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారి



పూడూరు, మేజర్ న్యూస్ (జనవరి 24): ప్రతి సంవత్సరం జనవరి, 24న జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారి తెలిపారు. జిల్లా మహిళ, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పూడూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నేటి బాలికలే రేపటి తల్లులని, ఈ సమాజంలో బాల బాలికలు ఇద్దరు సమానం వారిని సమానంగా చదివించడం మరియు పెంచడం మనందరి బాధ్యత, బాలికలకు ప్రభుత్వం అన్ని రకాలుగా సేవలందించడం జరుగుతుంది కాబట్టి బాలికలు విద్య , వైద్యపరంగా ప్రభుత్వ పథకాలు వినియోగించుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు ఆడపిల్లల్ని మగపిల్లలతో సమానంగా పెంచాలని వారికి చిన్నప్పటి నుంచి అన్ని విద్యలను నేర్పించాలని అలాగే నేటి బాలికను కాపాడుకోవడం సమాజంలో అందరి బాధ్యత అని అన్నారు. ఈ సంవత్సరం థీమ్ "ప్రశాంతమైన రేపటి కోసం – బాలికలకు సాధికారత కల్పించటం" పిల్లలు కొత్తతరం టెక్నాలజీ ఉపయోగించుకొని దానికి అనుగుణంగా అభివృద్ధి చెందాలని ఆమె అన్నారు. పూడూరు గ్రామంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా బాలికల హక్కులపై ప్లే కార్డులతో ర్యాలీ నిర్వహించారు. అలాగే పూడూరు లోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఇందులో భాగంగా జిల్లా సంక్షేమ అధికారిని చెస్ బోర్డు మరియు క్యారం బోర్డు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వరమ్మ, మహిళ సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ బలరాం జెండర్ స్పెషలిస్ట్ వరలక్ష్మి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్, రాజు నాయక్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఫాతిమా బేగం, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలను

## పాటించాలి : విజయ్ పాల్ రెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 25) : వాహనం నడిపించే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటించాలని విశ్రాంత రోడ్డు ట్రాన్స్ పోర్ట్ అధికారి విజయ్ పాల్ రెడ్డి అన్నారు. రక్షణ రోడ్డు సేఫ్టీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై బుధవారం మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన వారు మాత్రమే వాహనాలను నడపాలని అన్నారు. బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎదురుగా వచ్చే వాహనాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయాలని సూచించారు. ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల కుమారులు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల అనేకమంది ప్రాణాలు పోగొట్టుకొని వాళ్ల తల్లిదండ్రులు, కుటుంబాలకు వెలకట్టలేని బాధను మిగిలిస్తున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా డ్రైవింగ్ నిర్లక్ష్యంతో పాటు రూల్స్ పాటించకపోవడం వలన జరుగుతున్నాయన్నారు. అనంతరం రిటైర్డ్ ప్రిన్సిపాల్, రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ముఖ్య వక్త డాక్టర్ నీలం సంపత్ లు మాట్లాడుతూ చాలామంది రోడ్డు నిబంధనలు పాటించకుండా వాహనాలతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. విద్యార్థులు తాము లైసెన్సు లేకుండా వాహనాలు నడిపొద్దని దాని ద్వారా తీరని నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు కమలాకర్ రెడ్డి, దేవరాజ్, గణేష్, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డ ఆలయ పూజారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి వై గీత



వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 24): తాండూరులో బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డ ఆలయ పూజారి పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాకుండా కుటుంబ సభ్యులకు అడ్డుపడ్డ పెద్దల పైన కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి వై గీత డిమాండ్ చేశారు. తాండూరులో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన పట్ల పోలీసు వారు వెంటనే స్పందించి పూజారిపైన కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. గుడిసెల్లో నివాసం ఉంటున్నటువంటి బాలిక కుటుంబానికి రక్షణ కల్పించాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ఆ కుటుంబానికి న్యాయ సహాయం అందించడంలో అండగా ఉండాలి సంపన్న వర్గ కుటుంబాలలో సమస్యలు వచ్చినప్పుడు పరిగెత్తుకు వచ్చి భరోసా ఇచ్చే న్యాయ వ్యవస్థలు పేదల పక్షాన ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. ఈ దేశంలో సంపన్నులకు ఒక న్యాయం పేదలకు ఒక న్యాయమా బాలిక కుటుంబానికి మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సందర్శించి న్యాయం చేయడంలో ముందు ఉండాలని తెలిపారు. ఇలాంటి అఘాయిత్యాన్ని చట్టం దృష్టికి పోనీయకుండా అడ్డుకొని కాంప్రమైజ్ చేయాలని ప్రయత్నించిన ప్రముఖ పెద్ద మనుషుల పైన కూడా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి అని లేని పక్షంలో పిఓడబ్ల్యు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాలికగా ఉండగా న్యాయ పోరాటానికి పూనుకుంటామని తెలిపారు.

# హస్నాబాద్ పంచాయతీ కార్మికురాలు ఉత్తమ అవార్డుకు ఎంపిక



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 24): కొడంగల్ మండలంలోని హస్నాబాద్ గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీ ఉత్తమ అవార్డుకు ఎంపికైంది. స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా తడి, పొడి చెత్తను వేరు చేయడం, మురుగు నీరు రోడ్లపై ప్రవహించకుండా పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంతో రాష్ట్రంలో నలుగురిని కేంద్ర ప్రభుత్వం ఉత్తమ అవార్డులకు ఎంపిక చేసింది. అందులో హస్నాబాద్ పంచాయతీ పారిశుధ్య కార్మికురాలు లక్ష్మీ ఎంపికైంది. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో దేశ ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బి.పకీరప్ప మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికురాలు లక్ష్మీ ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని తెలిపారు.

# 14వ జాతీయ ఓటర్ దినోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకుందాం

## తాండూరు ఆర్డీవో శ్రీనివాస్ రావు వెల్లడి



అధికారులతో సమీక్ష చేస్తున్నా ఆర్డీవో శ్రీనివాస్ రావు

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 24):

14వ జాతీయ ఓటర్ దినోత్సవ సంబరాలు నేడు గురువారం నాడు ఘనంగా జరుపుకుందాం అని తాండూరు ఆర్డీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి తాండూరులోని ఆర్డీవో కార్యాలయంలో బుధవారం నాడు సెగ్మెంట్ లో నీ వివిధ మండలాలకు చెందిన తహశీల్దార్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా అన్నీ మండల కేంద్రాలలో ర్యాలీ, మానవహారం, మరియు ఓటర్ల ప్రతిజ్ఞ లు చేయడం జరుగుతుంది అని అన్నారు. విద్యార్థులతో ఊరేగింపు చేయాలని అన్నారు అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ మహేష్ గౌడ్, తహశీల్దార్ లు తరసింగ్, మునిరొద్దీన్, వెంకట స్వామి, కిషన్, ఆశా జ్యోతి, డిప్యూటీ తహశీల్దార్ చాంద్ పాషా పలువురు అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిదిలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

## ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మొదటి సరిగా శ్రీ వారి చెంతకు



స్వామి వారి సన్నిధిలో ఎమ్మెల్యే కుటుంబం

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 24): తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తమ కుటుంబ సమేతంగా బుధవారం నాడు తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ని దర్శించుకున్నారు రెండు రోజుల క్రితం తిరుపతి దేవస్థానం కు చేరుకొని ముందుగా మొదటి రోజు సిద్ది వినాయకున్ని దర్శించుకొని నిన్న స్వామి వారి ని దర్శించుకున్నారు తాండూరు ఎమ్మెల్యే గా గెలుపొందిన తర్వాత మొదటి సరిగా అయన శ్రీ వారిని దర్శించుకున్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకోవడం పుణ్యప్రదం అని అన్నారు తాండూరు ప్రాంతంతో పాటు ప్రతి ఒక్కరిని సంతోషంగా పెట్టాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

# నేడు ఎక్సైజ్ కార్యాలయంలో కారుకు వేలం



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 24): కొడంగల్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఎన్డీపీసీ కేసులో పట్టుబడిన హోండా సిటీ యంహెచ్ 30 ఎల్ 8491 నెంబర్ గల కారును గురువారం వేలం నిర్వహించనున్నట్లు కొడంగల్ ఎక్సైజ్ సీఐ ఎన్.సైదులు తెలిపారు. ఉదయం 11:30 గంటలకు ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనే ఆసక్తి కలిగిన వారు రూ.5 వేలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.

## నేడు మేడ్చల్‌కు ఎమ్మెల్యే మల్లారెడ్డి రాక :దయానంద యాదవ్



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 24) :మేడ్చల్ మండలంలోని పలు గ్రామాలలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పర్యటించనున్నారని మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా దయానంద యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం, లింగాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి భవనం, అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం, బర్మాజీగూడ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం వంటి కార్యక్రమాలలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొననున్నారని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని దయానంద్ యాదవ్ కోరారు.

# జిల్లా వ్యాప్తంగా ఓటరు నమోదుకు మంచి స్పందన

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ
- నేడే జాతీయ ఓటరు దినోత్సవం
- పాల్గొననున్న రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,24):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఓటరు నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని ఈ విషయంలో బూత్ లెవల్ అధికారుల నుంచి ప్రతి ఒక్కరు తమ విధులు సక్రమంగా నిర్వహించారని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించినందుకు రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియను చేపట్టగా ఫారం 6 కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 1,03,688 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. అలాగే ఫారం 7కు సంబంధించి 37,139, ఫారం 8కు సంబంధించి 50,293, మొత్తం 1,91,120 స్వీకరించి వాటిని నమోదు (ఎంట్రీ) చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. యువకులైన ఓటర్లు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అలాగే ఈనెల 25న, (గురువారం) జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లాలోని కూకట్పల్లి జేఎన్టీయూలో జరిగే ప్రత్యేక కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొంటారని కలెక్టర్ గౌతం తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జరగనున్న ఈ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా సైతం ఓటరు ప్రతిజ్ఞ తదితర కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ గౌతం తెలిపారు.

# బాలికల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- బాలికలు సమాజానికి మణిహారం • బాలికలకు రక్షణ కల్పిద్దాం - వారి బంగారు భవితకు పునాది వేద్దాం
- బేటీ బచావో... బేటీ పడావోను మరింత ముందుకు తీసుకెళ్ళాలి
- జాతీయ బాలికల దినోత్సవంలో.... జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి, 24): బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మరింత ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. బుధవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశాల మేరకు, జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టరేట్ లో14వ, జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ... బాలికల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలికలకు ఉండే హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకారం వంటి అంశాలపై అవగాహనా కలిగిస్తూ, దేశంలో బాలికలను ముందుకు నడిపించేందుకు బాలికల సంఖ్యను పెంచేందుకు, వారికి తగిన రక్షణ, ఆరోగ్యకర వాతావరణం కల్పించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని వివరించారు. "భేటీ బచావో - భేటీ పడావో "అనే పథకంతో ప్రభుత్వం దేశ వ్యాప్తంగా బాలికలకు రక్షణ, చదువును అందించే దిశగా ప్రయత్నిస్తుందన్నారు. బాలికల సంక్షేమం కోసం జరుగుతున్న కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తుందన్నారు. బాలికలు సమాజానికి మణిహారం, బాలికలకు రక్షణ కల్పిద్దాం - వారి బంగారు భవితకు పునాది వేద్దాం, స్వేచ్ఛాయుతమైన వాతావరణం, పోషకాహారం అందించి వారి అభివృద్ధికి తోడ్పడుదాం బాలికలను బ్రతకనిద్దాం, చదవనిద్దాం, 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేద్దాం, మన వంతు సహాయం అందించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దామని అని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యుసీ కమిటీ ఛైర్ పర్సన్ రాజారెడ్డి, కమిటి సభ్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: టి. రఘునాథ స్వామి, జిల్లా విద్యా శాఖ అధికారి విజయ కుమారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి పద్మజా రాణి , రాచకొండ, సైబరాబాద్ షీ%--% టీమ్ అధికారులు, ఎన్జీవో ప్రతినిధులు, మహిళా శిశు సంక్షేమ శాఖ సీడీపీవోలు, సూపర్వైజర్లు, మహిళా సాధికారత బృంద సభ్యులు, ఐసీపీఎల్, ఐసీడీఎస్ చైల్డ్ లైన్ ఉద్యోగులు పాల్గొన్నారు. బాలికల దినోత్సవం వారోత్సవాలలో వివిధ పాఠశాలలు, చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్ లలో నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

# బాలికలను భారంగా చూడొద్దు

- బాధ్యతగా చదివించండి
- ఇంటికి మహాలక్ష్మి ఆడపిల్ల
- ఉన్నత చదువులకు ప్రభుత్వాల ప్రోత్సాహం
- జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 24): బాలికలను భారంగా చూడొద్దని, ఆడపిల్ల పుడితే ఆ ఇంట్లో మహాలక్ష్మి పుట్టిందని తల్లి దండ్రులు సంబరపడాలని జడ్పి సీబీఆర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి సూచించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బషీరాబాద్ బాలికల పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కొందరు ఆడపిల్ల పుడితే భారంగా భవిస్తారని, మగ పిల్లల కోసం ఆరాట పడుతుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కడుపులో ఉండగానే ఆడపిల్ల అనితెలిస్తే భ్రూణ హత్యలు జరిగేవని, ఇప్పుడు కొంతమేర తగ్గాయన్నారు. ఆడపిల్లపై సమాజంలో ఇప్పటికి ఉన్న చిన్నచూపు పూర్తిగా హంతం అయ్యేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడపిల్లలను తల్లిదండ్రులు లింగబేధం లేకుండా ఉన్నత చదువులు చదివించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం భేటి బచావో.. భేటి పడావో కార్యక్రమం ద్వారా కొంత మంచి జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఆడపిల్ల పిడితే కేసీఆర్ కిట్ ద్వారా రూ.13 వేలు ఆర్థిక సాయం చేసిందని, వారి ఉన్నత చదువులకు కూడా ఆర్థిక సాయం చేయడంతో పాటు కల్యాణ లక్ష్మీ కింద పెళ్లికి లక్ష రూపాయల సాయం చేసిందని గుర్తు చేశారు.'పది'లో సత్తా చటాలిరాబోయే పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు సత్తా చాటాలని సునీతారెడ్డి విద్యార్థులకు సూచించారు. మంచి గ్రేడ్ లతో పసవుతామని విద్యార్థినులతో ప్రమాణం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హీర్యా నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీ కోటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్ఐలు శ్రీశైలం, అబ్దుల్ రవూఫ్



ఎస్పీ కోటిరెడ్డికి బొకే అందజేస్తున్న బొంరాస్‌పేట్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి24): వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్, బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్‌లలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐలు శ్రీశైలం యాదవ్, అబ్దుల్ రవూఫ్‌లు బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలోని ఎస్పీ చాంబర్‌లో జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డిని మార్యద పూర్వకంగా కలిసి బొకే అందజేసి దన్యావాదలు తెలిపారు.



ఎస్పీ కోటిరెడ్డికి బోకే అందజేస్తున్న దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీశైలం.

# సీఎం సలహా దారుడికి శుభాకాంక్షలు

## వై.అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి24): ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సారాధ్యా బాధ్యతలు నిర్వహిస్తోన్న సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలనపై తనదైన శైలిలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. మౌలిక సదు పాయాల కల్పనతో పాటు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు ఉచిత గ్యారెంటీల అమలు అవుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 24): 11 కేవి ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా జల్ పల్లి, రిలయన్స్ కాలనీ ప్రాంతాలలో గురువారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పహాడీ షరీఫ్ ఏఈ ఎల్.వి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కృతజ్ఞత సభకు కోదండరాంకు ఆహ్వానం



కోదండరాంను ఆహ్వానిస్తున్న నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 23) ః తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4న చేవెళ్లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీ యాలాల మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ప్రొఫెసర్ కోదండరాంను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞత సభకు ఆహ్వానించారు. చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ ఈదులపల్లి రాములు, నాయకులు మల్లేష్, చెన్నయ్య, ఆశోక్, మహిపాల్, సత్యానందం, సంపత్ కుమార్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.